శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల
తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రనాథ్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి నేత కేశినేని నానిలు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

జనానికి దూరంగా జగనన్న కాలనీలు

- తిరుపతిలో ఒక్క ఇళ్లూ పూర్తికాని వైనం
- జీ పాళ్యంలో పాట్ల సమస్య
- పనులు చేయడానికి ముందుకురాని కాంట్రాక్టర్లు
- ఉగాది నాటికి 150 గృహ ప్రవేశాలా..?

ప్రజాశక్తి- తిరుపతిటౌన్:

తిరుపతిలో రెండేళ్ల క్రితం పండుగ వాతావరణంలో బహిరంగ సభలు ఏర్పాటు చేసి నగరంలోని 24,064 మంది అభ్యర్థులకు జగనన్న ఇంటి పట్టాలు అందజేశారు. వెంటనే బస్సులు ఏర్పాటుచేసి జగనన కాలనీలు, లేఅవుట్లలో లబ్ధిదారులతో పర్యటనలు చేశారు. ఇదిగో, అదిగో అంటూన్నే మూడు సంవత్సరాలు పూర్తి అయ్యింది. ఇప్పటికీ ఒక్క ఇళ్లు కూడా సక్రమంగా పూర్తి చేయలేదు.

కలెక్టర్ వెంకట రమణరెడ్డి, కమీషనర్ అనుమాప అంజలి క్షేత్రస్థాయిలలో పర్యటనలు చేసి, సమీక్షలు చేసిన కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రాలేదు. వారిని బతిమాలిన మాకు బిల్లులు రావని, ఈ పనులు చేస్తే తమకు నష్టం వస్తుందని పలువురు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు.

చంద్రగిరి మండలంలో తిరుపతి వాసులకు కొండ పక్కన కేటాయించిన జగనన్న కాలనీలో హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ అనుపమ అంజలి (ఫైల్ ఫోటో)

కొంతమంది కాంట్రాక్టర్లను భయపెట్టి, పాతబిల్లులు కావాలంటే జగనన్న గృహాలు పూర్తిచేస్తే ఇస్తామని అధికార్లు కరాకండీగా చేప్పడంతో చేసేంది ఎమీ లేక కొందరు కాంట్రాక్టర్లు పునాదులు వరకు పనులు చేసి నిలిపివేశారు. మరికొందరు ప్రజలకు దూరంగా ఉండే ప్రాంతాల్లో వసతులు లేకపోవడంతో వారు చేతులెత్తేశారు.

తిరుపతి నగరంలో ఉన్న లబ్ధిదారులకు రేణిగుంట మండలం జీపాళ్యెం, వడమాలపేట, చిందేపల్లి, సూరప్పకేశం, కొత్తపల్లి వంటి ప్రాంతాల్లో ఇచ్చారు. ఉగాదికి 150 గృహప్రవేశాలు చేయించాలని అధికారులు భావిస్తున్న పనులు ముందుకు సాగడం లేదు. చాలా కాలనీలు ప్రజలకు దూరంగా ఊరికి దూరంగా ఉండడం అక్కడ వసతులు లేక పనులు ముందుకు సాగడం లేదు. కొత్తపల్లి కొండప్రాంతాం కావడంతో అక్కడ చదును చేయడానికి సుమారు కోటిరూపాయిలు ఖర్చువుతుందని అంచానా వేశారు. ఇలాంటి ప్రాంతాల్లో ఎలా ఇళ్లు నిర్మించుకుంటారని పలువురు లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.

మండలం	గ్రామం	భూమి (ఎకరాలు)	ప్లాట్లు	ప్రారంభమైనవి సంఖ్య
రేణిగుంట	సుప్పకేశం	27	1,036	323
రేణిగుంట	జీపాళ్యెం	34	1,753	1,652
ఏర్పేడు	చిందేపల్లి	220	9470	5100
వడమాలపేట	కల్లూరు	77	3,949	0
వడమాలపేట	టిసి ఆగ్రహారం	31.04	2,376	0
చంద్రగిరి	ఎం కొత్తపల్లి	200	8,143	
మొత్తం సంఖ్య: 24064				

పూర్తికాని ఇళ్లులు...

జగనన్న కాలనీలు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ పూర్తిగా మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించగా భూసేకరణ, నష్టపరిహారం అంచనా రెవెన్యూశాఖ చేపట్టింది. మౌలిక వసతులు కల్పన, ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు, గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఇళ్ల నిర్మాణపనులు వార్డు సచివాయాల ఉద్యోగులు, మున్సిపల్ కార్పొరేషన్ పర్యవేక్షస్తున్నారు. ఇన్ని శాఖలు చూస్తున్నా ఒక్క ఇళ్లు కూడా పూర్తికావడం లేదు. మున్సిపల్ కార్పొరేషన్ అందించిన జాబిత తయారు చేసి మూడేళ్లు అవుతోంది. ఎక్కువమంది లబ్ధిదారులు చిరునామాలు మారి గుర్తించడం కష్టంగా మారింది. రెవెన్యూశాఖ చేసిన భూసేకరణ లోపభూయిష్టంగా ఉండడంతో ప్రతి లేవుట్‌లో ఏదో ఒక భూవివాదం నెలకొంది. గృహనిర్మాణశాఖ లేవుట్లు నీటి సౌకర్యం సిమెంట్, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడంతో అవరోధంగా మారింది.

నగరానికి దూరంగా...

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివాసం ఉంటన్న వారికి 25 నుంచి 40 కిల్లోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల్లో ఇంటి పట్టాలు ఇవ్వడంతో లబ్ధిదారులు సొంతగా నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు. సెంటు స్థలంలో 15 చదరపు అడుగుల పొడవు, 17చదరపు వెడల్పుతో ఇళ్లు నిర్మించుకోవాలి. ఈపరిమాణం ఇంటినిర్మాణ కోసం రూ1.80లక్షలు ప్రభుత్వం ఇస్తుందని అధికార్లు చెప్పడం ప్రసుత్తం నిర్మాణసామాగ్రీ ధరలు పెరిగాయి. కూలీలు ఖర్చులు కూలీ పెరిగాయి. తిరుపతి గృహనిర్మాణం రాష్ట్రస్థాయిలో తక్కువగా ఉండడంతో అధికారులు, లబ్ధిదారులపై ఒత్తిడి పెరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చేసేంది లేక కాంట్రాక్టర్‌ను ఆశ్రయించారు. రూ.1.80లక్షలకు లబ్ధిదారులవాట అధనంగా రూ.35వేలు స్వయం సహాయక సంఘాల నుంచి రుణం ఇప్పించి కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. దీంతో రూ.2.15లక్షలతో ఇంటికి ఓ రూపంలో తెచ్చే ప్రయత్నాలు ఇప్పడే మొదలైంది.

జీపాళ్యంలో పునాదులు ప్రారంభం కాని జగనన్న కాలనీ

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

నాగలాపురంలో..

ప్రజాశక్తి- నాగలాపురం: తూర్పు రాయలసీమ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఉద్యమ నాయకులు మీగడ వెంకటేశ్వర్‌రెడ్డిని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని సిపిఎం పార్టీ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి దాసరి జనార్ధన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రమైన నాగలాపురంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్ మురుగేషన్, పిచ్చాటూరు మండల కార్యదర్శి జె.రామచంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ నిత్యం ప్రజాసమస్యల అజెండాగా పనిచేస్తున్న ఉద్యమ అభ్యర్థులను ఎస్టియు, ఏఐటీయూసీ, సిఐటియు, ఆర్టీయు, జనసేన, కాంగ్రెస్, తదితర ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు బలపరుస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండల కార్యదర్శి మురుగేష్, రామచంద్రారెడ్డి, మహిళా సంఘం నాయకులు డినమని తదితరులు పాల్గొన్నారు

కోట: పిడిఎఫ్ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటువేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని యుటిఎఫ్ నాయకులు దట్టం గోపాల్ పిలుపునిచ్చారు.

గూడూరు: పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం వామపక్షాలు ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నమూనా బ్యాలెట్ పత్రాలను ఆవిష్కరించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ మొదట ప్రాధాన్యత ఓటును గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి తమ అమూల్యమైన ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జోగి శివకుమార్, బివి.రమణయ్య, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, బి.గోపీనాథ్, సిపిఐ నాయకులు ఎంబేటి చంద్రయ్య, ఎస్‌కె. కాలేషా, కాంగ్రెస్‌పార్టీ నాయకలుఉ పరిమళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కెవిబిపురం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

పుత్తూరుటౌన్: పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఉద్యమ అభ్యర్థులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, పి.బాబురెడ్డిలను గెలిపించాలని వడమాలపేట మండలంలో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లాకార్యదర్శి ఆర్.వెంకటేష్, దళిత గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి వై.నందయ్య, తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో..

గూడూరులో..

సౌత్‌లో టూరిజాన్ని మొదటి స్థానంలో నిలుపుతా

ప్రజాశక్తితో ఏపీటీడీసీ డిఎం గిరిధర్‌రెడ్డి

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- తిరుపతి అర్బన్:

దక్షణాది రాష్ట్రాల్లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టూరిజం బెస్ట్ అని పించేలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఏపీటీడీసీ డిఎం గిరిధర్‌రెడ్డి ప్రజాశక్తికి తెలిపారు. ఆదివారం ఏపిలో టూరిజం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలను ముఖాముఖి ద్వారా తెలిపారు.

ప్రజాశక్తి: ఆధ్యాత్మికంగా తిరుపతిని సందర్శించే భక్తులకు ఎటువంటి సందర్శనీయమైన స్థలాలను టూరిజం ద్వారా చూపుతున్నారు.

డిఎం: కేవలం 200 రూపాయలకే నాన్‌ఏసి బస్సు సర్వీసు ద్వారా స్థానికాలయాల సందర్శన చేయిస్తున్నాము. తిరుపతిలోని కపిలతీర్థం, గోవిందరాజస్వామి ఆలయం, తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాస మంగాపురం, వకుళామాత ఆలయాలను చూపుతున్నాము.

ప్రజాశక్తి: తిరుపతికి దూరంగా ఉన్న ప్రముఖ ఆలయాలకు ప్యాకేజీ ఉందా?

డిఎం: తిరుపతి నుంచి బయట ప్రాంతాల్లో ఉన్న అప్పలాయగుంట, నారాయణవనం, నాగలాపురం, సూరుట్టుపల్లిలోని పల్లికొండేశ్వర స్వామి ఆలయం, కార్వేటినగరంలోని శ్రీవారి ఆలయాలకు రూ.400ల ప్యాకేజీతో సందర్శనలు చేయిస్తున్నాము. ప్రతిరోజు ఉదయం శ్రీనివాసం నుంచి 6.30గంటలకు బస్సు బయలుదేరుతుంది.

ప్రజాశక్తి: టూరిజం ద్వారా తిరుమల శ్రీవారి దర్శనం, దర్శనం కల్పించే పద్ధతులున్నాయా, వాటి వివరాలు తెలపండి?

డిఎం: తిరుమలకు ఏపి టూరిజం ద్వారా ఎవరైతే భక్తులు దర్శనం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారో వారు వారంరోజుల ముందు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపిటిడిసి.ఇన్‌లో ముందుగా బుకింగ్ చేసుకోవాలి. టికెట్టు ధర రూ.1060లకు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చేసుకున్న వారికి స్వామివారి దర్శనం సులభతరంగా జరుగుతుంది.

ప్రజాశక్తి: చారిత్రాత్మక కట్టడాలను టూరిజం ద్వారా సందర్శకులకు చూపుతున్నారా, చూపితే వాటి ఫ్యాకేజీ వివరాలు తెలపండి?

డిఎం: తిరుపతి, అన్నమయ్య, కడప, చిత్తూరు జిల్లాల పరిధిలోని చంద్రగిరి కోట, హార్సిలిహిల్స్, గండి, గండికోట, పులిగుండు ప్రాంతాలను చూపుతున్నాం. ఈప్రాంతాల్లో విడిది గదులు, స్థాయిలను బట్టి ఉన్నాయి. రూ.700ల నుంచి రూ.8500ల ఫ్యాకేజీ అద్దె చెల్లించాల్సి ఉంటుంది.

ప్రజాశక్తి: కొత్త ప్రాజెక్టులు ఏమైనా తీసుకున్నారా?

డిఎం: తిరుపతి - చెర్లోపల్లి బైపాస్‌లోని దేవలోక్‌లోని 20ఎకరాల్లో 7 స్టార్ హోటల్ నిర్మాణానికి ప్రముఖ హోటల్ దిగజ్జం ఓబ్‌రాయ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారితో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. చంద్రగిరి కోటలో లైటింగ్ షోను తిరిగి పునఃప్రారంభిస్తున్నాము. అలాగే కడప జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం పరిధిలోని గండికోట పరిసరాల్లో ఓబ్‌రాయ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ వారు 7 స్టార్ హోటల్‌ను నిర్మించనున్నారు.

స్నేక్ హితుడు

- పాములను పట్టడంలో ప్రావీణ్యుడు
- సురక్షితంగా అడవుల్లో వదిలేస్తూ..
- వందలాది కుటుంబాలకు సాయం
- జీవన వైవిధ్య రక్షణపై అవగాహన
- ప్రశంసలందుకుంటున్న శ్రీకాంత్

పుత్తూరు మండలం తడుకు గ్రామంలోని ఓ ఇంట్లో పది అడుగుల నాగుపాము దూరింది. గమనించిన ఆ ఇంట్లోనినో మహిళ కేకలు వేసి కళ్లు తిరిగి పడిపోయింది. చుట్టు పక్కలవారు భయాందోళకు గురయ్యారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు స్నేక్ క్యాచర్ శ్రీకాంత్‌కు ఫోన్ చేశారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న శ్రీకాంత్ ఎంతో ఓర్పుగా కొండ విలువను పట్టుకున్నారు. క్షేమంగా సమీపంలోని అడవిలో వదిలిపెట్టాడు. గ్రామస్థుల అభినందనలు అందుకున్నాడు. ఇలా సుమారు 600 లకు పైగా పాములను పట్టుకుని శ్రీకాంత్ వందలాది కుటుంబాలకు ఊపిరి పోశారు.

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

పాము పేరు తలుచుకుంటేనే ఒళ్లు జలదరిస్తుంది. బుస వినిపిస్తేనే భయంతో శరీరం వణికిపోతుంది. కంటికి కనిపిస్తే గుండె ఆగినంత పనవుతుంది. అయితే శ్రీకాంత్ మాత్రం పాముల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు దూసుకెళ్తారు. జనావాసాల్లోకి ప్రవేశించిన సర్పా లను పట్టుకుని సురక్షితంగా అటవీప్రాంతాల్లో వదిలి పెడతారు. జీవవైవిధ్య రక్షణలో పాముల పాత్ర కీలకమని అవగాహన కల్పిస్తున్నాడు. వాటి జోలికి వెళ్లనంత వరకు ఎవరికీ హాని చేయవని చెబుతున్నాడు కార్వేటినగరానికి చెందిన స్నేక్ క్యాచర్ శ్రీకాంత్.

చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండల కేంద్రానికి చెందిన రమేష్, కుమారి దంపతుల కుమారుడు వేలూరు శ్రీకాంత్. పదోతరగతి చదివే సమయంలోనే తండ్రి మతి చెందారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తూ మరణించిన భర్త ఉద్యోగాన్ని పొందిన తల్లి కష్టపడి శ్రీకాంత్‌ను చదివించింది. అయితే అమ్మకు ఆదరువుగా ఉండాలని తపనతో ఇంటర్ విద్యతోనే ఆగిపోయాడు. అనంతరం అటవీశాఖలో కాంట్రాక్టు ఉద్యోగానికి ఎంపిక య్యాడు. గత 11 ఏళ్లగా పుత్తూరు మండలం తడుకు చెక్‌పోస్టులో ప్రొటెక్టర్‌గా తాత్కాలికంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈక్రమంలోనే పుత్తూరు రేంజర్ సుబ్రహ్మణ్యంయ సహకారంతో నాలుగేళ్ల క్రితం పాముల పట్టడంలో శిక్షణ పొందాడు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వందలాది పాములను పట్టి అడవుల్లో విడిచిపెట్టాడు. శ్రీకాంత్ తన పనితీరుతో పలుమార్లు ఉన్నతాధికారుల నుంచి రివార్డులు సైతం అందుకున్నాడు.

ఉన్నతాధికారుల నుంచి అవార్డు అందుకుంటున్న శ్రీకాంత్

ప్రజల ప్రాణాలకు భరోసా..!

ప్రభుత్వ కార్యాలయాల్లో, ఇళ్లల్లోకి చొరబడ్డ పాముల కదలికలను పసిగట్టి చాకచక్యంగా పట్టుకోగల సమర్థుడు శ్రీకాంత్. అలా ఇప్పటి వరకు వివిధ రకాల పాములు పట్టుకున్నారు. వీటిలో ప్రమాదకర పాములు రక్త పింజరి , కట్లపాము, జరిపోతు, కొండచిలువలు ఉన్నాయి. పుత్తూరు, నగరి, పిచ్చాటూరు, నారాయణవనం, కార్వేటినగరం, నింద్ర విజయపురం, వడమాలపేట పరిసర ప్రాంతాల్లో ఎక్కడ పాముల నుంచి కాపాడాలని సమాచారం అందుకున్న వెంటనే అక్కడ ప్రత్యక్షమై వారికి ప్రాణాలకు భరోసా కల్పిస్తున్నాడు. ఎక్కడ పాము కనిపించినా ప్రజలకు శ్రీకాంత్ పేరే గుర్తుకు రావడం గమనార్హం.

జీవవైవిధ్య రక్షణకు పాములే కీలక పాత్ర

జీవవైవిధ్య రక్షణకు పాములే కీలక పాత్ర. పాములను ఎవరూ కొట్టకండి. వాటిని ఏమీ అన కుంటే ఏమీ చేయవు. పాములను చంపితే నేను తట్టుకోలేను. పాములు సాధారణంగా మనుషులకు హాని చేయవు. కేవలం భయపెట్టడానికి మాత్రమే బుస కొడుతాయి. కొట్టాలని చూస్తేను కాటేస్తాయి. పా ములు కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలి. లేకుంటే పాములు పట్టేవాళ్లను పిలిపించాలి. ఫోన్‌నంబరు 8374 600 964 తనకు సమాచారం అందించినా సాయం అందిస్తాను

- వేలూరు శ్రీకాంత్, స్నేక్ క్యాచర్, పుత్తూరు

గంగమ్మ ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆలయ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలోని పురాతన కట్టడాలకు సంబంధించి, చారిత్రాత్మకమైన చరిత్ర లభ్యమైందని, పురావస్తుశాఖ ద్వారా మరింత లోతుగా అధ్యయనం చేస్తే, ప్రపంచంలోనే సంచలనమైన నిజాలు వెలుగులోకి వస్తాయని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తాతయ్యగుంట గంగమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా పురాతన స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో శాశ్వత రాతికట్టడంతో ఆలయ నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పురాతన రాతిస్తంభాలపై పరిశోధనలు చేసి వాటి చరిత్రను తెలియజేయాలని కోరడంతో ఢిల్లీకి చెందిన పురావస్తుశాఖ నిపుణులు తిరుపతికి విచ్చేసి ఆధారాలను సేకరించి పరిశోధనలు ప్రారంభించారు. పల్లవుల కాలం, చివరలో ఆలయనిర్మాణం జరిగి ఉంటుందని, నిర్మాణం పూర్తిగా వైష్ణవ ఆలయనిర్మాణానికి అనుగుణంగా జరిగినట్లు పురావస్తు శాఖ నిపుణులు అభిప్రాయపడ్డారు. పరిశోధనల తర్వాత పూర్తివివరాలు తెలుస్తాయని వారు వెల్లడించారు.

గిరిజనులపై అగ్రవర్ణాల దాడి

- గాయపడిన గిరిజన మహిళ - తిరుపతి రుయాకు తరలింపు

ప్రజాశక్తి-రేణిగుంట: ఆర్.మల్లవరం పంచాయతీలోని మల్లవరం గిరిజన కాలనీలోని గిరిజనులపై ఎగువ మల్లవరం గ్రామానికి చెందిన అగ్రవర్ణాలకు చెందిన వందలాది మంది ఆదివారం దాడి చేసి వారిని గాయపరిచారు. ఓ గిరిజన మహిళ ధరణి తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను తిరుపతి రుయాకు తరలించారు. గిరిజనులపై ఎగువ మల్లవరం అగ్రవర్ణాలు కలిసి దాడి చేయడాన్ని దుర్మార్గమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. హరినాథ్, కెవిపిఎస్ మండల కార్యదర్శి కాంజేరి సెల్వరాజు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణిగుంట ఎగువ మల్లవరం గిరిజనులపై అగ్రవర్ణాలు దాడి దుర్మార్గమైందని.. కుల వివక్షతకు నిదర్శనమన్నారు. 2022 సంవత్సరంలో ఇలాగే ఎగువ మల్లవరం అగ్రవర్ణాలు శవాన్ని తీసుకొచ్చి ఈ ఎస్టీ కాలనీలో పూడ్చడానికి ప్రయత్నం చేస్తే ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆనాడు గిరిజనులకు అండగా నిలబడి అడ్డుకోవడం జరిగిందన్నారు. రేణిగుంట తహాశీల్దారు శివప్రసాద్, పోలీస్ అధికారులు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ఎస్టీ కాలనీకి విచ్చేసి గిరిజనుల తరఫున అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఆనాడు అగ్రవర్ణాలపై పోలీసులు కేసు నమోదు చేసి ఉంటే నేడు ఇలాంటి సంఘటన జరిగేది కాదని తెలిపారు. ఇప్పటికైనా గిరిజనులపై దాడి చేసిన ఎగువ మల్లవరం వందలాదిమంది అగ్రవర్ణాలపై ఎస్సీ- ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని.. అక్కడ కాపురం ఉండే గిరిజన తెగలకు చెందిన యానాదుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మల్లవరం గ్రామంలో స్థానికంగా కాపురం ఉన్న ఎస్టీలపై మల్లవరం గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు గ్రామంలోని ఎస్టీలపై దాడి చేసి ఎస్టీలను బతికుండగానే గుంతలో తోసి మట్టి పోసి పూడ్చడానికి ప్రయత్నం చేశారు. వెంటనే అక్కడున్న కొంతమంది ఎస్టీలు అమ్మాయిని కాపాడే ప్రయత్నం చేసి పైకి లాగారు. అప్పటికీ కనికరం లేకుండా అగ్రవర్ణాలకు చెందిన వారు ఎస్టీలు కాపురం ఉన్న ఇళ్ల పైకప్పులతో సహా కూల్చేసే ప్రయత్నం చేసి కూల్చారు. గుడిసెలకు నిప్పు పెట్టడానికి ప్రయత్నం చేశారు. అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన వారిని కొట్టి భయాందోళనకు గురి చేశారు. అగ్రవర్ణాల దాడిలో గాయపడిన గిరిజన మహిళ ధరణిని తిరుపతి రుయా హాస్పిటల్ కు వెంటనే తరలించడంతో ప్రాణనష్టం జరగకుండా ప్రమాదం నుండి తప్పిందని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం, కెవిపిఎస్ నాయకులు తెలిపారు.

ఇంటి యజమానికి తెలియకుండా 20 ఓట్లు నమోదు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విచిత్రాలు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్:

ఇంటి యజమానికి తెలియకుండానే ఇంట్లో 20ఓట్లు నమోదు కావడం చూసి ఆ ఇంటి యజమాని నోరెళ్ల బెట్టారు. తిరుపతి నగరంలోని రాఘవేంద్ర నగర్‌లోని ఇంటి నెంబర్ 7/18లో 20 ఎమ్మెల్సీ ఓట్లు నమోదు అయినట్లు సిఐటియు కార్యకర్తల సర్వేలో వెల్లడైంది. రాఘవేంద్రనగర్‌లోని సొంత ఇంటిలో... 15ఏళ్లుగా కాపురం ఉంటున్న ఓ సాదాసీదా మహిళ ఇంట్లో అక్రమంగా ఆమెకు తెలియకుండానే వైసీపీ నేతలు పట్టభద్రుల ఓట్లను నమోదు చేశారు. తిరుపతి నగరంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారపార్టీ నాయకులు పలు అక్రమ పద్ధతులకి పాల్పడుతున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తీవ్రంగా విమర్శించారు. అధికారుల ఆమోదం లేకుండా ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తిరుపతి నగరంలోని 50 డివిజన్లలో పెద్దఎత్తున అనర్హులను ఓటర్లుగా నమోదు చేయించారని ఆరోపించారు. పలు సందర్భాలలో, సమావేశాలలో దొంగఓట్ల తీవ్రతను పదేపదే అధికారుల దష్టికి తీసుకువెళ్లినా అధికారులు పట్టించుకోని ఫలితంగానే దొంగఓట్ల తీవ్రత పెరిగిందని ఆయన తీవ్రమైన విమర్శ చేశారు. తక్షణం అఖిలభారత, రాష్ట్రస్థాయి ఎన్నికల కమిషన్‌లు జోక్యం చేసుకొని సమగ్రవిచారణ జరిపించాలని, అనర్హుల ఓట్లను రద్దు చేయాలని, అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరంలో ఓపథకం ప్రకారం గొడవలు సష్టించడానికి, ప్రజలను భయపెట్టడానికి అధికార వైసిపి కుట్రలు పన్నుతోందని కందారపు మురళి ఆరోపించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిస్తే వైసిపి గాలికి కొట్టుకుపోతుందని ఎద్దేవా చేశారు. తక్షణం అధికార పార్టీ నాయకులు తమ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, కందారపు మురళి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మాంసం దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు పట్టణంలోని మాంసం దుకాణాలపై గూడూరు మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ ఆకస్మికంగా దాడులు చేశారు. పరిశుభ్రత లేని, నాణ్యతలేని మాంసాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని దుకాణాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. రెండు, మూడు రోజుల క్రితం మాంసాన్ని ఫ్రీజర్లలో ఉంచి అప్పుడే బయటకు తీసి విక్రయిస్తుండటం గుర్తించారు. మాంసంతో పాటు ఐస్ గడ్డలు పక్కనే ఉండటంతో దుకాణ యజమానులకు గట్టిగా సూచించారు. పలు దుకాణాల్లో నాణ్యత లేని మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. చికెన్, మటన్ దుకాణాల్లో ఎక్కడైనా ముందురోజు మాంసం విక్రయాలు చేయడం, చనిపోయిన వాటిని తీసుకొచ్చి విక్రయించడం జరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గూడూరులో నవోదయ మాదిరి పరీక్ష

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు రెండో పట్టణ పరిధిలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నవోదయ (మాదిరి) పరీక్ష-2 ను ఆదివారం నిర్వహించారు. సుమారు వందమందికి పైగా విద్యార్థులు హాజరైనట్లు కరస్పాండెంట్ నవకోటి నాయుడు తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ సునీల్, అకడమిక్ కోఆర్డినేటర్ హరికృష్ణ, స్కూల్ ప్రైమరీ ఇన్‌ఛార్జి ఎన్.సాయి, సింధు తదితరులు పాల్గొన్నారు.

పొయ్యలో వైద్యశిబిరం విజయవంతం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలంలోని పొయ్య గ్రామంలో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం హాస్పిటల్స్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు100 మంది గ్రామస్థులు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఎంజీఎం వైద్యులు వారిక ఆరోగ్య సలహాలు, సూచనలు అందజేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వద్దకే కార్పొరేట్ వైద్యం అందేలా ఎంజీఎం హాస్పిటల్, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ చేస్తున్న ప్రయత్నం కొనియాడదగిందన్నారు. పొయ్య గ్రామ సర్పంచ్ సక్కుబాయమ్మ, మణి, ఎంజీఎం వైద్యులు వివేక్ చైతన్య, దిలీప్, పవన్, అభిషేక్, సిబ్బంది చరణ్, మధు పాల్గొన్నారు.

ఎమ్మెల్టీఏ అధ్యక్షుడిగా మురళీనాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రత్తిపాటి మురళీనాయుడు ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలో ఆ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా మురళీనాయుడు, కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం, ట్రెజరర్ గా హేమకుమార్, సలహాదారులుగా హరీష్, షకీల్, అరుణ, వెంకట్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మురళీనాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రాంత ప్రైవేటు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యల పరిష్కారం కోసం ఈ అసోసియేషన్ పాటుపడుతుందన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు అధునాతన వైద్య పరీక్షలను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.

లేఅవుట్లకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పురపాలక సంఘం పరిధిలో అనుమతులు పొందకుండా లేఅవుట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని పుత్తూరు పురపాలక సంఘ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కార్వేటినగరం రోడ్డు, తిరుపతి-నగరి రోడ్లకు ఇరువైపులా అనుమతి లేని లేఅవుట్లు వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. అనుమతి లేని ప్లాట్లు కొన్న వారికి పుత్తూరు పురపాలక సంఘం నుంచి ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడదని, అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనడంతో లీగల్, కోర్టు సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ, విశాలమైన రోడ్లు అందుబాటులో ఉండవని వివరించారు.

ఎమరాల్డ్స్ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగరంలోని వివిధ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదివారం ఎమరాల్డ్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన వచ్చినట్లు విద్యాసంస్థల డైరెక్టర్లు ఇ. గిరిధర్ రెడ్డి, కె. విశ్వనాథరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ కు దాదాపు 600 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్నారున. రత్నం హైస్కూల్ విద్యార్థిని టాలెంట్ టెస్ట్ లో నాగసుమ మొదటి ర్యాంకు సాధించి రూ.10 వేలు నగదును, రెండో ర్యాంకును గౌతమ్ హైస్కూల్ కు చెందిన భావన రూ.5 వేలు, మూడో ర్యాంకర్‌గా జెసిఆర్ చైతన్య హైస్కూల్ విద్యార్థి యశ్వంత్ రెడ్డి నిలిచి రూ.3 వేలు నగదు బహుమతులను అందుకున్నారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి ఇటువంటి టాలెంట్ టెస్ట్ లు ఎంతగానో దోహదపడతాయని ఎమరాల్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు మునిరత్నం, జానకిరామ్, పార్థసారథి, శ్రీనివాసులు, నాగముని పాల్గొన్నారు.

రూ.1.35 కోట్లతో కాలువ నిర్మాణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సప్తగిరి కాలనీ వాసుల 38 ఏళ్ల నాటి కల నేడు నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారంతో నెరవేరబోతోంది. 1985 ప్రాంతంలో ఏర్పాటైన సప్తగిరి కాలనీలో చిన్నపాటి ఇంటి నిర్మాణాలతో ఇక్కడి ప్రజలు జీవనం సాగించేవారు. సరైన మౌలిక సదుపాయాలు లేక ఇన్నేళ్లుగా అవస్థలు పడుతూ ఉన్న పరిస్థితి. తెలుగు గంగ ప్రాజెక్టు నుండి నీటిని శుద్ధి చేసిన అనంతరం కష్ణవేణి యాదవ్ కాలనీ పైనున్న తెలుగుగంగ నీరు శుద్ధి చేసిన తరువాత వథా నీటిని ఎస్బీఎన్ కాలనీ మార్గంలో మంగళం క్వార్టర్స్ లో ప్రవేశించి అటు నుండి సప్తగిరి కాలనీలోకి వెళుతూ మంగళం గ్రామం చెరువుకు చేరేలా ఇరిగేషన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే కాలువ నిర్మాణాలు లేకపోవడంతో కాలానుగుణంగా ఈ వథా నీటితో కాలనీల ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఇటీవల చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేపట్టిన మహా పాదయాత్రలో స్థానికులు ఒరవ కాలువ నిర్మాణం చేయాలని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీపీ కాలువ నిర్మాణానికి వెంటనే ఎస్టిమేషన్లు తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తుడా, మండల, గడపగడపకు నిధులు 1.35 కోట్లతో ఐదు అడుగుల వెడల్పు 5 అడుగుల ఎత్తు ఉండేలా ఆర్సీసీ కాలువను, 10 లక్షలతో సిసి రోడ్డును నిర్మించనున్నట్లు సప్తగిరి కాలనీ పంచాయతీ వైసీపీ ఇన్‌ఛార్జి అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒరవ కాలువ నిర్మాణం కోసం చేపట్టిన పనులను ఆదివారం ఉదయం రణధీరపురం గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జి పీఎం లక్ష్మీనారాయణ, వార్డు మెంబర్లతో కలిసి పరిశీలించారు. త్వరలోనే కాంక్రీట్ పనులను కూడా మొదలుపెట్టనున్నామని తెలిపారు. తిరుచానూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాషా, వార్డు మెంబర్లు మురళి, మురగ, భాస్కర్ రెడ్డి, మల్లెల నాగరాజు, వైసిపి నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'కాపు' కాసే వ్యక్తి బియ్యపు

- ఎందరికో ప్రాణభిక్ష పెట్టాడు
- బియ్యపు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు సహించం
- వైసీపీ కాపు విభాగం నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పదిమందికి ప్రాణభిక్ష పెట్టే వ్యక్తే గాని, కలలోనూ ఇతరులకు హాని తలపెట్టే నైజం ఆయనకు లేదని వైసీపీ కాపు విభాగం నాయకులు అన్నారు. ఆయన నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సామాజిక సేవలు, కాపులకు అండగా నిలబడుతున్న వైనాన్ని చూసి 'కాపు' కాసే వ్యక్తిగా కొనియాడాల్సిందేనన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిపై కొట్టెడి మధులాంటి వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ సహించబోమని హెచ్చరించారు. వైసీపీ మాజీ పట్టణాధ్యక్షుడు కొట్టెడి మధుశేఖర్ మీడియా ముఖంగా స్థానిక ఎమ్మెల్యే, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆ పార్టీ కాపు విభాగం నాయకులు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముందుగా మాజీ కౌన్సిలర్ శరవణ మాట్లాడుతూ కొట్టెడి మధుకి బియ్యపు మధుసూదన్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదన్నారు. కేవలం కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడంతోనే ఆయనకు ఆరేళ్ల పాటు వైసీపీ పట్టణాధ్యక్షుడిగా సేవ చేసుకునే భాగ్యం దక్కిందన్నారు. అయితే 2019లో సాధారణ ఎన్నికలకు కేవలం 20 రోజుల ముందు అప్పటి అధికార టిడిపికి కేవలం రెండు లక్షల రూపాయలకు తనని తాను అమ్ముకుని తెన్నింటి వాసాలు లెక్కించాడని ఆరోపించారు. ఎన్ని కష్టాలొచ్చినా పార్టీని వీడని మిద్దెల హరిని కూడా విమర్శించే స్థాయి కొట్టెడికి లేదని స్పష్టం చేశారు. కొట్టెడిది ఐరన్ లెగ్గని, 2014లో ఆయన పార్టీలో ఉంటే వైసిపి ఓడిపోయిందనీ, 2019లో పార్టీని వీడితే గెలిచిందంటూ గుర్తు చేశారు. వైసీపీ పట్టణాధ్యక్షుడు పగడాల రాజు మాట్లాడుతూ కొట్టెడికి పట్టణాధ్యక్ష పదవే కావాలంటే ఈ క్షణమే తాను రాజీనామా చేస్తానన్నారు. అయితే కొట్టెడి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కాళ్లు పట్టుకుని క్షమాపణలు చెప్పగలడా..! అంటూ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి లాగా కాపులకు అండగా నిలబడ్డ వ్యక్తి శ్రీకాళహస్తి చరిత్రలో ఇంకొకరు లేరన్నారు. ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ మార్పు అంశం పూర్తిగా పార్టీ వ్యక్తిగత నిర్ణయమనీ, ఒకవేళ మార్చినా సామాజిక న్యాయంలో భాగమేనన్నారు. మరో నాయకుడు చింతామణి పాండు మాట్లాడుతూ అసలు కొట్టెడిపై దాడి నిజంగా జరిగుంటేనే కదా పోలీసులు నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కుటుంబంపై బురదజల్లేందుకు ఇలా ఫాల్స్ కేసు పెట్టాడంటూ విమర్శించారు. అదేవిధంగా బియ్యపు కుటుంబ పాలనపై కొట్టెడి చేసిన వ్యాఖ్యలు కూడా అర్థరహితమన్నారు. ఎమ్మెల్యే కుటుంబం దర్జాగా ఇంట్లో కూర్చుని అధికారాన్ని అనుభవించకుండా ప్రజా సేవ చేయడం తప్పా..? అంటూ ప్రశ్నించారు. వారి సేవకు కుటుంబ పాలన అంటూ పేరు పెడతారా అంటూ మండిపడ్డారు. ఇప్పటికైనా కొట్టెడి మధు కాపు సామాజిక వర్గం పేరును వాడుకుని రాజకీయాలు చేయడం మానుకోవాలనీ, కాపులు ఎప్పటికీ మాధసూదన్ రెడ్డి వెంటేనని స్పష్టం చేశారు. ఇక నైనా కొట్టెడి తీరు మారకుంటే కుల బహిష్కరణ చేయాల్సిన వస్తుందంటూ మరో వైసీపీ నేత సెన్నీరు కుప్పం శేఖర్ హెచ్చరించారు. సురేష్, సాధన మున్నా, వెంకటేష్ బాబు, బాలాజీ, హంసా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీకి రూ.7,075 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: విశాఖపట్నంలో జరిగిన రెండు రోజుల గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్-2023లో శ్రీసిటీకి సంబంధించి రూ. 7,075 కోట్లు విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు, వర్చువల్ ప్రారంభోత్సవాలు జరిగాయి. ఇందులో ఇప్పటికే ఉన్న 14 పరిశ్రమల ప్లాంట్ విస్తరణ కాగా.. 5 కొత్త పరిశ్రమల ప్రతిపాదనలు ఉన్నాయి. విశాఖ పెట్టుబడుల సదస్సు వేదిక నుంచి కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 14 పరిశ్రమలను వర్చువల్ గా ప్రారంభించగా.. అందులో శ్రీసిటీకి చెందిన ఏడు ఉన్నాయి. రాష్ట్ర ఇంధనం, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సజన, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఇతర ప్రముఖులు పెట్టుబడుల ఒప్పంద పత్రాల మార్పిడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని.. కొత్తగుంట ప్రాంతంలో తంబిరెడ్డి మనోహర్‌రెడ్డి నిర్వహిస్తున్న టీఎంఆర్ విద్యా సంస్థలు క్రమశిక్షణకు మారుపేరని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని కేకే కళ్యాణ్ సదన్‌లో జరిగిన టీఎంఆర్ జూనియర్ కాలేజ్ ఎనిమిదో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అని.. గత 30 ఏళ్లుగా అనేక మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిందన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న టిఎంఆర్ విద్యా సంస్థల అధినేత తంబిరెడ్డి రెడ్డి మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ విజయలక్ష్మి, అధ్యాపక సిబ్బందికి అభినందనలు తెలిపారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి మాట్లాడుతూ టిఎంఆర్ విద్యాసంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకొని పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు.. విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నాయుడుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక మాట్లాడుతూ మంచి భవిష్యత్తుకు పునాది చదువు మాత్రమేనని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజీవయ్య జూనియర్ ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన 17 మంది విద్యార్థులకు ప్రతిభ అవార్డులను అందజేశారు. నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ప్రవీణ్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా ఎలమంచిలి ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనరు ఆర్.శ్రీధర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి శశికాంత్ హజరయ్యారు. ఎన్నికల అధికారులుగా న్యాయవాదులు ఎండి తయాబ్, ఎస్.తేన్మయి వ్యవహరించారు. కమిటీ నూతన ఛైర్‌పర్సన్‌గా శాంతారెడ్డి, అధ్యక్షులుగా యలమంచిలి ప్రవీణ్, కార్యదర్శిగా రాగుల శ్రీధర్, కోశాధికారిగా జెవిసిహెచ్ఎస్ సాయికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంరద్భంగా నూతన అధ్యక్షులు వై.ప్రవీణ్ మాట్లాడుతూ నూతన కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా క్రీడాకారులలో ఊహించినంత అభివృద్ధి చెందగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరికి సహకారంతో క్రీడలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తమను ఎన్నుకున్న ప్రతి ఒక్కరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్యాట్రన్ ఈశ్వర్ ప్రకాష్, వైఎస్ బాబు, జిల్లాలోని 23 క్రీడాసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

'ప్లాటినమ్ ఇవారా' సరికొత్త ఆభరణాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అతి సున్నితమైన శ్రేణి ప్లాటినం ఆభరణాలను ప్లాటినమ్ ఇవారా అందిస్తోంది. ఇవి మీ వ్యక్తిగత శైలి ప్రకటనను మరింత ఉన్నతంగా సంక్లిష్టమైన, సొగసైన డిజైన్లతో మరింత ఉన్నతంగా మారుస్తుంది. తమ జీవితంలోని ప్రతి అంశాన్ని స్వీకరిస్తునే తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే నేటి తరపు అమ్మాయిల్లా, స్థిరంగా ఉంటే ప్లాటినం తన చెక్కుచెదరని రూపం. ఆకృతిని నిర్వహిస్తుంది. ప్లాటినం 95శాతం స్వచ్ఛతతో తీర్చిద్దిదబడిన ఈ కలెక్షన్‌లోని ప్రతి ఆభరణం ఓప్రత్యేక భావాన్ని వ్యవక్తీకరించడం మాత్రమే కాదా, నేటి ఆధునిక, ప్రగతిశీల మహిళలను సైతం నివ్వెరపరుస్తుంది. ఆ కలెక్షన్లలో ఆకర్షినీయమైన నెక్లెస్‌లు, ఆకట్టుకునే రిస్టవేర్, సంక్లిష్టమైన ఆకృతి కలిగిన చెవి రింగులు, సొగసైన ఉంగరాలు ఉంటాయి. ఈ తాజా కలెక్షన్ దేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన రిటైల్ స్టోర్స్‌లో లభ్యమవుతాయని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్లాటినమ్ ఇవారా ప్రతినిధి ఒక ప్రకటనలో కోరారు.

బావిలో యువకుడి గల్లంతు

ప్రజాశక్తి-వరదయ్యపాళెం: సరదాగా ఈత కోసం వెళ్లిన యువకుడు గల్లంతైన ఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం కడవగుంట గ్రామానికి చెందిన నాగరాజు(20) ఐటీఐ పూర్తిచేసుకుని శ్రీ సిటీలోని ఓ పరిశ్రమలో ఉపాధి పొందుతున్నాడు. ఆదివారం సెలవు కావడంతో సరదాగా తన స్నేహితులతో కలిసి పాండూరు హై స్కూల్ సమీపంలోని వ్యవసాయ బావిలో ఈత కోసం వెళ్లాడు. ఈ క్రమంలో నాగరాజు అదశ్యమయ్యాడు. అయితే వెంట వచ్చిన స్నేహితులు మాత్రం నాగరాజుకు ఈత వస్తుందని బావిలో మునిగాడా లేక అదశ్యమయ్యాడా అన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న వరదయ్యపాలెం ఎస్సై నాగార్జున రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సత్యవేడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి బావిలో గల్లంతైన యువకుడు కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. యువకుడు ఆచూకీ లభ్యం కాలేదని ఎస్సై తెలిపారు.

ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : అన్ని రంగాల్లో పురుషుల కంటే ధీటుగా స్త్రీలు రాణిస్తున్నారని.. వారిని గౌరవించాలని పుత్తూరు తపాలా శాఖ సబ్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ నరసింహ ప్రసాద్, ఎస్ఆర్ఎస్ కాలేజీ గ్రౌండ్‌లో పుత్తూరు తపాలా శాఖ డివిజన్ పరిధిలో ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించారు. తపాలా శాఖ తిరుపతి డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ జాఫర్‌సాధిక్, పాలమంగళం పీడీ రాజా పాల్గొన్నారు.

శ్రీవారికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారికి ఆదివారం ఓ భక్తురాలు కోటి రూపాయలు విరాళం అందజేశారు. హైదరాబాదుకు చెందిన సరోజిని వడ్లమూడి అనే భక్తురాలు శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్టుకు విరాళంగా కోటి రూపాయలను అందజేశారు. దాతల విభాగంలోని సిబ్బందికి డిడిని అందించారు. ఈ సందర్భంగా దాతకు టిటిడి ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆటో డ్రైవర్లకు ఉచిత వైద్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: డాక్టరు బిఆర్ అంబేద్కర్ తల్లిదీవెన ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో టాటా ట్రస్టు, ఎస్‌విఐసిసిసెఆర్ వారి సహకారంతో ఆదివారం ఆటో డ్రైవర్లకు, వారి కుటుంబసభ్యులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. స్థానిక విష్ణు నివాసం ఎదురుగా ఉన్న ఫ్రీబస్సు స్టాప్ వద్ద జరిగిన కార్యక్రమంలో సుమారు 500మందికి ఉచితంగా బిపి, షుగర్, డెంటల్, క్యాన్సర్, హెచ్ఐపి, పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, హేమంత్ కుమార్, వెంకటేష్, జానీ, భాస్కర్, శ్రీరాముల నాయుడు, అనీప్, సామ్రాజ్ గంగాధరం, వెంకటేష్ వాసు, శీను, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: స్థానిక కేశవాయన గుంటలోని గోవిందరాజు వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం ఎస్‌జిఎస్ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో జరిగింది. అనంతరం 2023 సంవత్సరానికి సంబంధజంచి నూతన ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎన్నికలకు ఎన్నికల అధికారిగా డిఎస్‌పి పంతుల శంకర్ వ్యవహరించారు. అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు. అసోసియేట్ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ పిసి రాయులు, అధ్యక్షులుగా రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులుగా కె. ఆర్ముగం, ఎం.జనార్ధన్ రెడ్డి, ఎంఆర్.భారతి, ప్రధాన కార్యదర్శిగా కె.భాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా కె. విజయ భాస్కర్ రెడ్డి, ఏ. గోపి యాదవ్, కె. ప్రసాద్. కోశాధికారిగా జి. పోతప్ప, అడిషనల్ కోశాధికారిగా ఎస్ షాబుద్దీన్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ విఎస్ఆర్ ఆంజనేయులు, కె. రఘురామిరెడ్డి. పి. సుధాకర్ రెడ్డి. పి. భాస్కర్ రెడ్డి, ఎల్. నాగరాజు నాయుడు, బి. కాటమరాజు (ట్రాఫిక్ డిఎస్పీ), దన్నాసి వెంకట కిషోర్ (రిటైర్డ్ డిఎస్పీ) జాలీ వాకర్‌గా సుబ్రమణ్యంరెడ్డితో పాటు మరో 11 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అలాగే అసోసియేషన్ తరపున పలు సేవాకార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు.

8న మహతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టిటిడి ఆధ్వర్యంలో ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహతిలో నిర్వహించనున్నట్లు పిఆర్ఓ డాక్టరు టి.రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా డాక్టరు కె.రాజేశ్వరి మూర్తికి శ్రీపద్మావతి విద్యాయప్రకాశిని అవార్డును ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో శ్రీశక్తి పీఠదీశ్వరి రమ్యానంద భారతీస్వామి, రేణిగుంట ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చర్ క్లస్టర్ సీఈవో గౌతమి, సిఐడి ఎస్పీ సరిత, అంతర్జాతీయవ హాకీక క్రీడాకారిణి రజనీ, జాతీయ ఉత్తమ మహిళ రైతు పురస్కారాన్ని గెలుచుకున్న ఓబులమ్మ, ప్రముఖ పారిశ్రామికవేత్త రత్నగ్రూప్ సంస్థ ఛైర్‌పర్సన్ రత్నారెడ్డిలను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు.

27 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కడప-రాజంపేట జిల్లాల పరిధిలలోని రెండు ప్రాంతాల్లో 27 ఎర్రచందనం దుంగలను ఆదివారం టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే. చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, చిరంజీవులు బందాలు శనివారం కడప, రాజంపేట ప్రాంతాలలో కూంబింగ్ చేపట్టాయన్నారు. రాజంపేట్ సానిపాయ బేస్ క్యాంపు నుంచి ఆర్ఎస్ఐ విశ్వనాథ్ బందం తుమ్మల బయలు ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా సరస్వతి కటువ అటవీ ప్రాంతంలో కొంత మంది ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా, వారు దుంగలను పడేసి పారిపోయారన్నారు. ఆ ప్రాంతంలో 16ఎర్రచందనం దుంగలతో పాటు 5 రంపాలు, ఒక గొడ్డలి, వంటసామాను లభించాయన్నారు. అదే విధంగా కడప సబ్ కంట్రోల్ కార్యాలయం నుంచి ఆర్ఎస్ఐ నరేష్ బందం రోళ్లమడుగు, పెంటబావి వైపు కూంబింగ్ నిర్వహిస్తుండగా సిద్ధవటం బీట్ పరిధిలోని చెంచలచలిమి వద్ద కొంతమంది దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారని, వారు ముందుగానే టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసి దుంగలు పడేసి పారిపోయారన్నారు. ఆ ప్రాంతంలో 11ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని మొత్తం 27దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషనుకు తరలించి కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసులను సిఐ బాలకష్ణ, ఎస్ఐ మోహన్ నాయక్ లు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

ఉద్యానవనంలో విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా విభాగం, తిరుపతికి చెందిన యంగిస్తాన్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కపిలతీర్థం వద్ద ఉన్న దివ్యారామం ఉద్యానవనంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంతో అక్కడి పరిసరాల్లో పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు నీటి గుంతల్లో ఉన్న వ్యర్థాలను విద్యార్థులు శుభ్రం చేశారు. పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవ విభాగం నిర్వాహకుడు యెస్.చక్రి శ్రీధర్ మాట్లాడుతూ సామాజిక సేవ చేయడానికి అన్ని విధాలా సహకరిస్తున్న కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రెటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయచంద్రకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యంగిస్తాన్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా యాదవ భవన్ నిర్మాణం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు గంగమ్మ దేవస్థాన ఆవరణలో ఆదివారం శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ బి.శ్యామసుందర రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ భవన్ ట్రస్టు అధ్యక్షులు, మేనేజింగ్ ట్రస్టీ బొమ్మి నాగకిషోర్ యాదవ్, ట్రస్టీ రాయి రమణయ్యలు సంయుక్తంగా మాట్లాడారు. యాదవులు పార్టీలకు అతీతంగా యాదవ భవన్ భూమి పూజ మహోత్సవంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఆధునిక వసతులతో 70 గదులు, కల్యాణ మండపం, మినీ ఫంక్షన్ హాలు, వివిధ యాదవ్ సంఘాల కార్యాలయ గదుల నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో పులిమి శ్రీనివాసులు యాదవ్, కట్టా సుధాకర్ యాదవ్, బత్తిన బాబురావు యాదవ్, బత్తిన ద్వారక యాదవ్, పులిమి నారాయణ యాదవ్, ఉడతా శశి యాదవ్, బోయన్న యాదవ్, బత్తిన పవన్ యాదవ్, బట్టా ఉమా యాదవ్, బత్తిన శశిధర్ యాదవ్ లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT :: HYDERABAD

O.S.NO. 2741OF 2020

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Senior Manager (Law)
....Plaintiff

AND

Sri V. Rupasundaraiah, S/o. Sri Lokandha Chary, aged about 40 years, Occ:Business,R/o H.No. 10-95, Maruthinagar, Near M.R. Palli Church, M.R. Palli, Tirupathi-517501, A.P.
....Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,92,466-25Ps (Rupees One lakh ninety two thousand four hundred and sixty six and paise twenty five only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 10-04-2023 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500036.